بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih vth 12.08.2016 (Telugu)**

**ఈ సభలో పాల్గొనుటకు వచ్చిన ప్రతి వ్యక్తి ఈ మూడు రోజులలో ప్రాపంచిక విషయములను పూర్తిగా మరచిపోయి తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రామాణికములను పెంచుకోవలెను. అల్లాహ్ తఆలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 12.08.2016 తేదీన హదీఖతుల్ మహ్దీ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ జల్స సాలానా (వార్షిక సభ) ప్రారంభమగుచున్నది. ఇన్ షా అల్లాహ్. సాయంత్రం అధికారికంగా ప్రారంభమగును. సభలో పాల్గొనువారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన ఆశయములను సభికులందరు పూర్తి చేయువారగుదురు గాక! సభలో పాల్గొనుట ఏదేని ప్రాపంచిక జాతరలో పాల్గొనుట కాదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన విషయము ప్రతి అహ్మదీకి తెలుసు. ఈ విషయమును ప్రత్యేకంగా గుర్తుంచుకోవలెను కూడ. కనుక పాల్గొను ప్రతి ఒక్కరు ఈ రోజులలో తమ శ్రద్ధను ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతి వైపు కేంద్రీకరించవలసిన అవసరమున్నది. ఈ ధోరణితో సభలో పాల్గొనని వారి పట్ల వారు అలైహిస్సలాం తమ అసంతృప్తిని వ్యక్తపరచినారు.

సభలో పాల్గొను వారందరు మౌనంగా కూర్చొని సభా కార్యక్రమాలను తప్పక వినవలెను. ఉపన్యాసముల శీర్షికలను ఒక కమిటి ప్రతిపాదించి నాకు పంపును. వాటిలోని ఏడెనిమిది శీర్షికలను నేను ఆమోదించుతాను. అనంతరం ఎన్నుకున్న శీర్షిలకను ఉపన్యాసకులను పంపబడును. వారు చాలా రోజులు కొందరైతే ఒక నెల కంటే ఎక్కువ రోజులు శ్రమించి తమ ఉపన్యాసములను సిద్ధము చేసుకుంటారు. అతి కొద్ది సమయములో ఎంతో కష్ట పడి ఆయా శీర్షికలపైన ఒక మంచి వ్యాసమును ప్రవేశపెట్టుటకు ప్రయత్నింతురు. ఉపన్యాసకులు, విద్యావంతులు ఇంత సమయము వెచ్చించి సిద్ధము చేసిన ఉపన్యాసములను ప్రతి ఒక్కరు అతి శ్రద్ధతో వినవలెను, గుర్తుంచుకోవలెను. శ్రోతలు స్త్రీలైనను, పురుషులైనను ఈ ఉపన్యాసములలోని కనీసం 50 శాతం గుర్తుంచుకున్నను వారు తమ విద్యా, ధార్మిక, ఆధ్యాత్మిక ప్రామాణికమును పెంచుకోగలరని నేను భావించుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. అందరు శ్రద్ధతో వినవలెను. ఇది విశ్వాసమునకు చెందినదైనందున పూర్తి ఆలోచనతో, గమనించుచు వినవలెను. ఇందులో అలసత్వము, నిర్లక్ష్యము, అశ్రద్ధ ఎంతో దుష్ఫలితములను కలిగించును. విశ్వాసములో నిర్లక్ష్యముతో వ్యవహరించువారిని ఉద్దేశించి ఏదైనా విషయము చెప్పబడినప్పుడు శ్రద్ధగా విననివారికి ఉపన్యాసకులు ఎంత వాక్చాతుర్యంతో చెప్పినను ఎలాంటి ప్రయోజనము కలుగదు. ఇటువంటి వ్యక్తుల గురించే ఇట్లనబడెను. అనగా వారికి చెవులు యున్నను వినరు, హృదయములు యున్నను అర్థము చేసుకోరు. అందుకే మీరు బాగా జ్ఞప్తియందుంచుకొనుము. చెప్పబడిన ప్రతి విషయమును అతి శ్రద్ధగా వినగలరు. శ్రద్ధగా వినని వ్యక్తి ఉపయోగకారి సహవాసములో ఎంత సుదీర్ఘ కాలము యున్నను ఎలాంటి ప్రయోజనము కలుగదు.

హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. సభా కార్యక్రమాలను అతి జాగ్రత్తగా

వినగలరు. దీనితో కేవలం విజ్ఞాన పరంగా ఆనందము పొందడమే కాక ఏదేని విజ్ఞానపరమైన విషయమును తాత్కాలిక అనందము పొందడమే కాక శాశ్వతంగా జ్ఞానోదయం కలగాలనే ఉద్ధేశముతో మనము వినవలెను.

మనము హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించుట అల్లాహ్ తఆలా ఉపకారమే. ప్రతి పనిని మనము కేవలం అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు చేసినప్పుడే ఈ ఉపకార హుక్కను చెల్లించువారమగుదుము. అందుకే హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు చిన్న చిన్న విషయముల వైపు సూచించినారు. తద్వారా కొందరి బలహీనతల వలన అధికుల ఆలోచన ఆలా మారకూడదు. కొందరిని చూచి సభలో కూర్చొని మాట్లాడుట, అశ్రద్ధ వహించడం సబబేనని నూతన తరం భావించకూడదు. ఇట్లనిరి. నేను ఈ విషయమును ఎందుకు చెప్పుచున్నానగా ఇలా గుర్తు చేయబడినప్పుడు ఏదేని లోపము యున్నచో దూరమగును. తద్వారా మన నూతన తరం పిల్లలు, యువకులు సభ ప్రాముఖ్యతను గుర్తించగలరు. ఈ సభ మనకు విద్యాపరంగా, ఆధ్యాత్మిక ప్రగతి పరంగా అనుకూల ఫలితములు కలిగించనిచో, మానవ బలహీనతల వలన కొందరి ఉపన్యాసకుల కొన్ని ఉపన్యాసములతో సరియైన రీతిలో లబ్ది పొందనిచో ఎంతో విచారించదగ్గ విషయము. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లం విషయములు, విశ్వసనీయత, ప్రేమానురాగ విషయములు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమానురాగ విషయములు, ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులైన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ కు చెందిన వినయ విధేయత విషయములు ప్రజల మనసులలో నాటుకుపోయి, అనుకూల ప్రభావములు చూపే విధముగా ఉపన్యాసకులు ఉపన్యసిందుచురు గాక! ఈ సభలో పాల్గొనుటకు వచ్చిన ప్రతి వ్యక్తి ఈ మూడు రోజులలో ప్రాపంచిక విషయములను పూర్తిగా మరచిపోయి తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రామాణికములను పెంచుకోవలెను. అల్లాహ్ తఆలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులకు సేవ చేయుటకు సేవకులుగా తమను తాము సమర్పించిన వారిలో కళాశాలల, పాఠశాలల, విశ్వవిద్యాలయముల విద్యార్థులు కూడ యున్నారు. తమ వ్యాపారము చేయువారు లేదా ఉద్యోగము చేయువారు కూడ చాలా మంది యున్నారు. కొందరు ఎంతో పెద్ద గౌరవనీయ పదవులలో కూడా యున్నారు. కాని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథుల సేవ చేయు స్ఫూర్తి ఒక పాఠశాల విద్యార్థున్ని, ఒక కూలీని, ఒక గౌరవనీయ పదవిపై యున్న, ప్రాపంచికముగా మంచి గౌరవము గల వ్యక్తిని ఒకే వరుసలో నిలిపెను. కనుక సేవకుల పట్ల అమర్యాదగా వ్యవహరించే కొందరు అతిథులు తమ భావాలను అదుపులో పెట్టుకోవలెను. సేవకుల స్వాభిమానాన్ని గుర్తించవలెను. ఎట్టి పరిస్థితిలోనైనా సహనము, ఓర్పుతో వ్యవహరించవలెనని సేకులకు హితబోధ చేయబడును. కాని మానవ తప్పిదముల వలన కొన్ని పరిస్థితులలో కొందరు సేవకులు కఠినంగా కూడ సమాధామిస్తారు. కాని సేవకులను అతిథులు కూడ గౌరవించవలెను. ఆందోళన కలిగించే ఎలాంటి పనికి అతిథులు పాల్పడకూడదు. పిల్లలు, నవయువకులు ఎంతో స్ఫూర్తితో సేవలు చేయుటకు వస్తారు. కాని కొన్ని సార్లు అతిథుల అమర్యాద వ్యవహారముల వలన నిరాశకు గురవుతారు. సభలో పాల్గొను అహ్మదీయులు ఒక రకంగా అతిథులే. కాని వారు అతిథులుగా యుండాలనే ఉద్ధేశము వారికి యుండకూడదు. వారు సభ శుభములను పొందుటకు వస్తారు. అందుకే నివాసము, భోజనము సమయమున, పార్కింగ్‌లో లేదా ఇతర సందర్భాలలో ఏదైనా ఇబ్బంది కలిగినను విశాల దృక్పథము, ఆలోచనతో ఈ బాధను భరించవలెను. రబ్వాలో సభలు జరిగినప్పుడు లేదా ఖాదియాన్‌లో సభలు జరుగునప్పుడు ప్రజలు చలిలో కప్పు లేకుండా కొన్ని సార్లు వర్షములో కూడ సభ కార్యక్రమాలను విందురు, చలిని కూడ భరింతురు. పాల్గొనువారికి ఇటువంటి చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తినను భరించవలెను. వేడిని భరించుకోవలసి వచ్చినను భరించవలెను. హ(జత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున వివిధ వస్తువులను అడిగే ఇటువంటి వారి గురించే ఇట్లనిరి. అక్కడ విశ్రాంతి లభించును, చల్లని పానీయములు దొరుకును, రుచికరమైన వంటలు వడ్డించబడునని ఒక అతిథి వచ్చినచో అతడు ఈ విషయముల కొరకు వచ్చినట్లు అగును. వాస్తవానికి అతిథికి అన్ని విధాలా సేవలు చేయు బాధ్యత, అతిథికి విశ్రాంతి అందించుట ఆతిథ్యమిచ్చువారి కర్తవ్యము. అతడు అలా చేయును కూడ. కాని అతిథుడు స్వయముగా అలా ఆలోచించుట అతనికి నష్టదాయకమగును. సేవకులు రాత్రింబవళ్లు కష్ట పడి ప్రతి విభాగములో ఆతిథ్య హక్కు చెల్లించుటకు కృషి చేయుచున్న సేవకుల పట్ల ఈ రోజులలో లభించిన వసతుల వలన అతిథులు కృతజ్ఞతలు తెలుపవలెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఏమి చేయాలనే ప్రయత్నములో అతిథులు ఈ మూడు రోజులను గడపవలెను. అల్లాహ్ తఆలా శుభములను ఆశించుచు, అతనితో మంచిని కోరుచు ప్రతి దుష్టత్వము నుండి అల్లాహ్ తఆలా శరణమును యాచించుచు ఈ రోజులను గడపవలెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరైనా ఒక చోట నివాసము ఏర్పరచుకునేటప్పుడు లేదా తాత్కాలిక విడిది చేసేటప్పుడు అల్లాహ్ తఆలా సంపూర్ణ వాఖ్యముల శరణములో వచ్చుచున్నాను, ప్రతి దుష్టత్వము నుండి అల్లాహ్ తఆలా శరణములో వచ్చుచున్నాని దుఆ చేయవలెను. తద్వారా ఆ వ్యక్తి ఆ విడిదిని విడిచి పెట్టేంత వరకు లేదా అక్కడి నుండి వెళ్లిపోయేంత వరకు అతనికి ఏ వస్తువు నష్టము కలిగించదు. కనుక ప్రతి బాధ నుండి దూరముండుటకు మనము దుఆలు చేయవలెను. దుఆల ఆమోదము కొరకు ప్రార్థన హక్కులు చెల్లించుట తప్పనిసరి అని ప్రతి ఒక్కరికి తెలుసు. అల్లాహ్ తఆలా మాటలను పాటించుట కూడ అనివార్యము. కనుక ఈ రోజులలో ఈ కోణములో కూడ తమ జీవితములను సవరించుకొనుము. ఈ రోజలలో మాత్రమే గాక అలవాటు పడినందున అనంతరం కూడ జీవిత శాశ్వత భాగములుగా చేసుకోవలెను.

సభలో పాల్గొను వారు గుర్తుంచుకోవలసిన మరో విషయమమేనగా ఆలస్యముగా వచ్చినందున అల్లరి కాకుండా యుండుటకు నమాజుల సమయములలో ముందుగానే వచ్చి కూర్చోగలరు. ముందుగానే వచ్చినవారు దుఆలు, దైవ స్మరణ చేయవలెను. ఇందుకు కూడ పుణ్యము లభించును. ప్రతి చిన్న చిన్న విషయమునకు కూడ అల్లాహ్ తఆలా పుణ్యము అందించును. మస్జిదులో నిరీక్షణలో కూర్చున్నందుకు కూడ పుణ్యము లభించును. ఈ పుణ్యమును కూడ వృధా కానివ్వకూడదు. ఈ మూడు రోజుల సరియైన వినియోగమిదే. బయట నిలబడి అనవసర విషయములను మాట్లాడుచు నేను వచ్చిన తరువాత, నమాజ్ ప్రారంభమైన తరువాత లోపలికి వచ్చేబదులు ముందుగానే రావలెను. నేను చెప్పినట్లు కట్టెతో చేసిన ఫర్ష్ వలన నమాజు చేసేవారికి నమాజ్‌లో ఇబ్బంది కలుగును. ఇదే విధముగా నమాజుల సమయములలో, సభా సమయములలో తమ ఫోన్లను (స్విచ్ ఆఫ్) మూసివేయవలెను లేదా కనీసం (సైలెన్స్) నిశ్శబ్ద స్థితిలో యుంచుకోవలెను.

ఇదే విధముగా పాల్గొనుటకు తమ తమ వాహనములలో వచ్చేవారు నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా యుండుటకు ట్రాన్స్‌పోర్ట్ సిబ్బందితో పూర్తిగా సహకరించవలెను. ప్రతి రకమైన ఏర్పాట్లు మెరుగ్గా సాగుటకు సభలో పాల్గొనువారి సహాయం ఎంతో అవసరం. స్కానింగ్ శాఖకు కూడ పూర్తిగా సహకరించగలరు. ఈ ఏర్పాట్లన్నియు పాల్గొనువారి సౌకర్యము, రక్షణ కొరకే చేయబడును. సేవకుడైనను కాకున్నను సభలో పాల్గొనుటకు వచ్చే ప్రతి అహ్మదీ నిర్వాహకులలో భాగస్వాముడనే విషయమే అహ్మదియ్య జమాఅత్ సౌందర్యము. కనుక ప్రత్యేకంగా పార్కింగ్, స్కానింగ్, భోజనశాల, సభా ప్రాంగణములో ప్రతి ఒక్కరు జాగరూకులుగా యుండుచు, చురుకుగా అయుండుచు తమ చుట్టు నిఘా పెట్టవలసిన అసవరమున్నది. ఎక్కడైనా అనుమానాస్పద వస్తువు లేదా అనుమానాస్పద కదలికను చూచినచో వెంటనే నిర్వాహకులకు తెలుపవలెను, తాము కూడ స్వయముగా జాగరూకులు కావలెను.

ఈ సభ రోజులలో కూడ కొన్ని శాఖలు తమ ప్రదర్శనశాలలను ఏర్పాటు చేసినారు. వీటిలో చరిత్ర, ఆర్కియో శాఖలు కూడ తమ శిబిరములను ఏర్పాటు చేసెను. ఇదే విధముగా రీవ్యూ ఆఫ్ రిలీజియన్స్ కూడ పవిత్ర ఖుర్ఆన్ ప్రతుల, హజ్రత్ ఈసా అలైహిస్సలాం కఫన్ గురించి ప్రదర్శన శాలలను ఏర్పాటు చేసెను. గత సంవత్సరము చేసిన దాని కంటే బహుశా మెరుగ్గా చేసినారు కావచ్చు. ఈ రెండు కూడ తమ తమ పరిధిలో ఎంతో విజ్ఞానము గలవి. స్త్రీలకు పురుషులకు విడి విడిగా సమయములు కేటాయించబడినవి. కనుక వీటితో ప్రయోజనము పొందుటకు ప్రయత్నించగలరు. నేను మరల చెప్పదలచిన విషయమేమనగా దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపగలరు. నమాజులు, నవాఫిల్‌తో పాటు దైవ స్మరణ, దురూద్ షరీఫ్ చదువుట, ఇతర దుఆలలో తమ సమయమును గడపగలరు.

అల్లాహ్ తఆలా ఈ సభను అన్ని విధాలా శుభదాయకు చేయుగాక! మనందరి దుఆలను ఆమోదించుగాక! ప్రతి దుష్టత్వము నుండి మనలను రక్షించుగాక! ఆమీన్

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................